కాని" అని తన సవరపుకొప్పు కనబడకుండా కొప్పులోని పూల్తో కప్పెట్టుకొంటూ "వెనకటికి గాంధీగారూ చచ్చి స్వర్గాన్ని వున్నారు! ఇల్లాగే అన్నారు! మాకు మీ రాచకీయ రంధులేమీ తెలియవు.

"పూచిన చెట్టూ పొద వెంతో
కాచిన చెట్టూ వల మెంతో
కొలిచే దానిని నేనండోయి!"

అని పాడుతూ.........

"కూడూ గుడ్డా కలిగుంటే - కులముగద్దె లేకుంటే?"

అని ఆడిపోయింది!

భూసురవరుడు "ఓ. కె. ఐడియా!" అని ఆమె నభినందించాడు. వాన వెలిసింది, కథ కంచె మేస్తూంది, కథలోని పాత్ర లిరువురూ పాఠకుల దారి కాస్తూ వున్నారు!

... ... ... ... ...

# నగ్నసుందరి

శరచ్చంద్రు డొకనా డుదయము రెండు ఘడియల ప్రొద్దెక్క తన విశ్రాంతి గదిలో నొక్కరుం డుపవిష్టుండై గత రాత్రి వచ్చిన కొండొక చిత్తరువుల సంపుటమ్మునం దూఅక పుటలం ద్రిప్పుచు నందందునం బొడసూపు ముఖ్యంబులగు వాని కాభిముఖ్యము భజింపుచుండ, నతని దృక్కులొక్కెడ నిలిచిపోయినవి. దిస మొల దానమాడు నొకానొక ముద్దియ నిట్టనిలువురూపు అతని చూపుల నరికట్టెను. తోడ నొక్క వేడుక చెలికాడున్న లోలోపల నత్తరి వెల్లివిరియు భావముల కొక బాహిర ప్రపంచ మమర్పబడి యుండెడి నోటు! లేడు. చెలికాడు లేడు. లేకుంటయ మేలు. శరచ్చంద్రుడు సిగ్గువిడిచి యా బొమ్మయొక్క నఖశిఖ పర్యంత నగ్నముగ సౌందర్యంబుతో నిటనుకొనుచునాడు-'నీ పేరేమి?'

ప్రశ్నకు ప్రత్యుత్తరంబుగా బొమ్మ దిగువనున్న యక్షరంబులం గూడఁబల్కుచు 'సైకి' అని తెలిసికొనినాడు. "నీ హృదయ మెందున్నది ?"

ప్రశ్నకు ప్రత్యుత్తరంబుగా "ఎట్ బాత్" అని పూర్వ స్పృహ కను సరణమ్ముగ బొల్లొత్తులతో సయితము చదివినాడు.

వెంటనే యా సంపుటమునం దచ్చో నానవాలుగ నెమలి కన్నొక్కటుంచి తన సహచరిణి యగు సుధ నరయు తలంపుతో దిన్నగ బెరటివైపునకు జని తన యింటి స్నానాలగది నోర జేర వైచిన కవాటంటుపై నగపడు సుధ యొక్క చుక్కల చీరను చేతికుట్టు పువ్వులున్న రైకను గాంచి "సుధా ! సుధా !" యని యెలుగురాయ బిలిచినాడు.

గదిలోనుండి యెవ్వరు నీవలకు రాలేదు. ఎవ్వరును మారుపలుకలేదు. కాని తలుపుపైనున్న చీరను రైకను మాత్రము లోపలనుండి యొక స్త్రీ చటక్కన లాగికొని ధరించికొనినట్లు స్త్రీ సామాన్య భూషణంబుల యులివు వలన శరచ్చంద్రునకు బోధపడినది. "ఆ స్త్రీ సుధయా ? శుధేతర సుభాంగియా ?" అని విమర్శింప నతగాడు పూనుకొనలేదు. ఎప్పుడు చీరను రైకను లాగికొని ధరించుట అతనికి వినవచ్చెనో యతని మనోరధ మప్పటి కానాటికిక భగ్నమగుట దలపోసి తిరిగి తనగదివంకకు జనుచు నిట్లని వితర్కించె. "మగవానిలో సౌందర్య పిపాసం గొల్పునది స్త్రీయై యాస్త్రీ యా పిపాసన్ దీర్పవలసిన తరి రాద్రపా మహిమాతిరేకంబుచే దిరోహిత యగునదేని మగవాడేమి కావలయు ? మాడిపోవలయును గదా ? వెనుకకుం జని నా సుధను వెండిమజ్జనం బాడుమందునా ? కటా ! అప్పుడే ఏల మరికొంత చొరవగ మరికొంత సత్వరముగ నా ప్రియురాల్ను తానమాడు గదినిం బ్రవేశింపనైతిని ? ఈ సరికాపె నిత్యదైవ పూజానిష్ఠ గరిష్ఠయై యుండునదో ! ఈ వ్యామోహమీ బొమ్మను

జూచుటచే గదా! ఔరా! చిత్రలేఖనా చాతుర్యము!” అని బొమ్మనుం గప్పిన నెమిలి కన్నునం దనచిబుకమాన్ని తన కన్నులఅవాల్చి యట్టై తన యూరుపున నా నెమిలి కన్ను వెంద్రుకలు కొసలు చెదరెడి వెడవెలితినిన్ బొమ్మ కనుంగవ దోరణంబుగట్టు సార్వజనీన “వీక్షణమాలికా మధుకరీ పుంజంబులం” బ్రేరణంబు గనుచుండెను.

సుధ వెనువెనుకనే యెప్పుడువచ్చి నిలిచినదో యెక్కడ నుండి వచ్చినదో మరొక యరఘుడియకు వచ్చి నిలిచి “తాన మాడునది యెమ్మగువో తెలియనంతటి......” అని బొమలు పురెక్కించు కొనుచు నర్థోక్తిగ బలికెను. శరచ్చంద్రుడు చకితుడై “ఏమి! సుధా! తానమాడునది నీవుగాదా? నీ చీరయున్నదే యచ్చట, నీ చేతికుట్టు పువ్వుల జిలుగు గంచుక మగపించినదే, చీరపించెను మెలివడి యగపించినదే? ఏమి సుధా! తాన మాడునది నీవు గాదా?” అని తన్నూఅక పుట్టుపుచ్చడీకతనం బచ్చుపడనీకుండ పృచ్ఛించెను.

అప్పట్టున సుధ చిరునవ్వు నవ్వియుండిన శరచ్చంద్రున కది పరియాచకమున కన్నట్టై మబ్బు విడిపోయిన చందమై పోయెడిది. కాని సుధ పురెక్కించుకొన్న తన కనుబొమ్మలు గట్టిగ ముడివైచుకొని “నేను కాను. మన వంటలక్క మీనాక్షి. అక్కడ నా సమయమందు నా చీరయు, నా రైకయు లేనిచో దనకు మీవలన మానభంగమే కలిగియుండెడిదని కొండొక వడి నాకడ మండిపడి మంచినీళ్ళ చెరువుకడనే తక్కుంగల స్నానంబు నిర్వర్తించుకొని వత్తుగాక” యని రుసరుస వట్టిబిందె యెడమ బుజాన్ని కుడికక్ష యెత్తునే పడవైచికొని జార మోచి కొనుచు నెత్తిపడవైచి కొన్నట్టు పోయినది” అని చెప్పినది. “నీ చీరతో నీ రైకతో?” నని శరచ్చంద్రుడు పక్కున నవ్వినాడు. “మీరెంత యెక్కువవారైన నింతటి కక్కుర్తి పనులు పనికి

రావు" అని చివాలున మరలి చనుచు నొక జంకెనచూపు కాలి కొంకికి గట్టితగిల్చి లాగినట్లు శరచ్చంద్రుని కడకంటికి దగిల్చి లాగెను.

వెంటనే అటుచూచు శరశ్చంద్రు డిటుచూచి "దానికి వెఱ్ఱియైన నీకును వెఱ్ఱియే? అక్కడ నీ చీరయు, రైకయు లేనిచో దనకు నావలన మానభంగమేమి అని అడిగితే? ఏమియు నడుగకుండ నిటువచ్చి నన్నుడికించెదో? సుధా!" అని అడిగెను. సుధ యిట్లనియెను. "అడగక పోలేదు - అన్నియు నడిగితి. అన్నియు నడిగియే యిటువచ్చితి. ఆమె తన చీరను రైకను నుప్పళించుకొను చున్నదట! చప్పన మీరు వచ్చుటెరింగి అది పిడిచి కట్టుకోవ్యవధి చాలమి తలుపుపై పడవైచి నాకై నేనునిచి కొన్న యా చీరను రైకను ధరించినదట! తెలిసినదా?" అన్నది. అప్పుడు సుధ మొగము త్రిప్పు లెట్లుండి యుండెడివో ఆ మాటలనే తేటతెల్లమగుచున్న వనుకొందును. వేరుగ వ్రాయవలెనా......?

ఆ అనునప్పుడు సుధ మొగము వైపునకు శరచ్చంద్రుడు చూచుచు "సెబాసు! ఆ గడ్డము ఈ చేతిలోని కిమిడ్చికొనియున్న నటన పూర్తిగ రక్తిగట్టి యుండెడిది" అని కేరడంబుగ నుడువుచు సుధ కుడిచేయి సుధయొక్క నున్నని చిబుకంబు చేరికకెత్తెను. కాని చిబుకంబునకు దధ్యముగ దగిల్చినది తన చేయియే— చాడిలో మనవియన్నట్లుండె నా ప్రియునిచేష్ట యా సమయమందు.

సుధ కనుపాపలు సుంత సుప్రసన్నములుగ దేఱకొను చున్న విండుగ దీసిన నీరమ్ముల కరణి—ఆ కనుపాపలలో శరచ్చంద్రుడు తన నీడ లరసికొనుచు తన తొడపై నా చేడియను గూరుచుండ బెట్టుకొని "సుధా! నిజముగ నీవు లేవూ? అప్పుడా గదిలో?" అన్నాడు. సుధ "నేనున్న స్నానాలగది తూము లోనికి దూర్చి యివలి కూడ్చెడు కఱ్ఱతో మిమ్ములను నేను జదియమోది యుందును. నా కెట్లున్నదనుకున్నారు. నన్ను

పలుకరించకుండు! నాతో మాటలాడకుడు!" అని గ్రిరున తిరుగు తన గ్రుడ్ల నీరు జఖ్ఖున జెక్కులంజేర ముందునున్న చిత్తరువుల సంపుటమ్ము నట్టెయెత్తి తన కళ్ళకు జాటొగ్గుకొనబోయెను. ఆ యొగ్గుకొనుటలో నెమిలికన్ను నేల జారిపడి సుధకు "సైకి ఎట్ బాత్" బొమ్మ తన కన్నీళ్ల జారుదల జాలకంబుల జలించుచు గనబడెను.

"యిదెక్కడిదీ బొమ్మ? యిదెక్కడిది?" అని ఆ బొమ్మనే చూచి తక్కుంగల పుటల నొక్కపరి బొటన్రవేలి రాపిడిని దెరచి పాత్తము ముణిచెను.

ముణిచిన పాత్తమును తిరిగి తెఱచి కథోక్తమగుచున్న పుటనే తన తర్జని నానవాలుగ నునిచి శరచ్చంద్రుడు సుధ కిట్లుపన్యసింప దొడంగెను. "ఈ బొమ్మపేరు సైకిఎట్ బాత్" అని వెంటనే సుధ "నాకు హూణభాష రాదు" అని అన్నది. ఆ జవాబుతో శరశ్చంద్రుని యుపన్యాసము అభినయ పూర్వకమైన పరస్పర సంభాషణగా మాఱినది.

శర:-హూణ భాష రాకపోయినను నుచ్చరించ గలవను కొందును కోమలీ!

సుధ:-ఆఁ! "సఖా! ఎటుబాద్దు?"

శర:-కాదు. సైకిఎట్ బాత్!

సుధ:-సైకిఎట్ బాత్.

శర:-అన సైకి అనునదొక యవనదేశపు జవ్వని పేరు. పద్దెనిమి దేండ్లుండు ననుకొందు. చూడు బొమ్మచూచి చెప్పు.

సుధ:-చూడనక్కఱలేదు. మీరా పుటలో వ్రేలుంచుటం బట్టియే తెలియుచున్నది. పదునెనిమిదేండ్ల పడుచని.

శర:-ఎట్ బాత్ అన స్నానము చేయునప్పుడు అని మెట్టు వ్యాఖ్య-

సుధ :-మెట్టవేదాంతము

శర :-ఇదియే పెంకెపట్టన. నే జెప్పబోవున దొకటి, నీవు విప్పబోవున దొకటి.

సుధ :-ఆ బొమ్మ నాకు జూపకుండ మీరేమి చెప్పిన నేందును.

శర :-చూపించిన.

సుధ :-దాని మానము గాపాడ యీనా కట్టుడు చీర యిది ఇంక నొక్కటి మాయకుండ నున్నది. ఇది యిచ్చి వేయవలయును.

శర :-అందునకే వేచియున్నాను.

సుధ వెంటనే తన రైకను తన కోకను నట్టె యూడ్చి, నాథుని చేతనున్న పాత్రము మీదికి విసరి, నిబిడ నీలాంధకార విలిప్తమా, తరుణతమాల శాఖాంచలని గుప్తమా, వసంత కోకిల కంఠప్రసుప్తమా ఆతనతప్తకాంచనతను వల్లరియని నాధు డను కొను సరణి తన నల్లని జాఱుముడి ముల్లెనెల్ల విరియనూడ్చి, యిరుపాయలుగ ముందునకు వైచుకొని యెడందనే కాక, వలగ్నంబునుంగూడ మఱుగు పఱచుకొని నిలువున దివ్య విగ్రహ మట్లు నిలిచి యుండెను.

శరశ్చంద్రు డానందబాష్పమ్ముల నా విగ్రహంబు నంత దూరంబునుండియే నభిషిక్తము సేసి "నా మహదాశయము పాత్రంబులంగాని సృష్టిలోగాని గను సౌందర్యంబు నెల్ల నీలోనే జూడవలెనని యంతియు - యంతియు-" అని యరవాయిఃనాగి "మనలం జూచుచు నడవనే మంచినీళ్ళు లోనికిం గొనిపోయి నట్లున్నది. మీనాక్షి కట్టుకున్న చీర మీనాక్షిదే; నీది కాదు. మీనాక్షి తొడిగికొన్న రైక మీనాక్షిదే, నీది కాదు-బ్రతికిపోతిని, బ్రతికిపోతిని-గట్టి నటనా చాతుర్యము పట్టు వరుచుకొంటివే సుధా! ఎన్నడు నెఱుగ నీలోని కళ! కళ్ళమ్మటగూడా నీరు గార్చుచు బొత్తము చాటువెట్టుకొంటివి!" అన్నాడు శరచ్చంద్రుడు.

సుధ 'చాలునా ?' అని మళయాళపు గట్టుచీర జుట్టుకొని–"నాథా! ఏది నటనయైనప్పటికి నా కళ్లనీరు దిరిగినది మాత్రము నటనము కాదు. అది త్రికరణ శుద్ధిగ గార్చిన కన్నీరు. నాతో మాటలాడకుడు, నన్ను పలకరించకుడు అనుచు మిమ్ములను నిష్కారణమ్ముగ నలయించి వెంటనే దానికి నొనరింపదగు ప్రతిక్రియ దోపమి వెఱ్ఱిగ గ్రుడ్ల డిరిగిన బాష్పసందోహమది—అపైని మీ రేమనుకొన్నను సరే" అనుచు గదినుండి నిష్క్రమించెను సుధ. నిష్క్రమించిన సుధ చెవులం బడునట్లు శరచ్చంద్రుడు "ఏమను కొన్న నీవు నీవే" అని నేలబడిన నెమిలికన్ను నెత్తి యెప్పటియట్ల చిత్తరువుల సంపుటంబునం బెట్టి "ఈసునబుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే గాసిలియేడ్చె బ్రాణ విభు గట్టెదుటన్ లలితాంగి పంకజ శ్రీసుఖయైన మోముపయి చేల చెఱంగిడి బాలపల్లవ గ్రాస కషాయ కంఠకలకంఠ వధూకల కాకలీ ధ్వనిన్" అనుచు బారిజాతాపహరణము నందలి పద్దెముం జదువుకొనుచు గిటికిగుండ కనంబడు చిగురుటాల లోని పికాంగన స్వరంబు కలికిదేనని యనుకొన్నాడు. మిగిలిన దంతయు మరచిపోయినాడు.

... ... ... ... ...

## దొంగలభయం

త్రిమ్మాపురంనుంచి రెండెడ్ల సవారీ బండి వచ్చిందీ అంటే ఇంట్లో కుఱ్ఱాళ్ళందరికీ సరదా. ఏమా ఆ బండిమీద పోల్నాడు చెఱుకు, తేనె పాకం చట్టి, పెద్దాపురీ బెల్లం అన్నీ తియ్యని సరుకులే దిగేవి. మరిక్కడవన్నీ తినేశేశేవాళ్లం.

• అలాంటి బండిమీద వొత్తుగా ఓమాటు గడుకొయ్యా పైకంటా వట్టిగడ్డి పరచి చాపేసి ఆబండిమీద కుర్రాళ్లనందరిని ఎక్కించుకుని కొంతదూరం వెళ్లేక "డిగండి, మీరంతా దిగండి" అన్నాడు